

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 06, మే 2025 పేజీలు - 8


# అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే కఠిన చర్యలు



## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో**

అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్లలో అనర్హులు రాకుండా మండల ప్రత్యేక అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. జాబితాలో ఒక్క శాతం అనర్హులు ఉండరాదని, ఒకవేళ ఉన్నట్లయితే ఎమ్ఎస్ఓ (మండల స్పెషల్ ఆఫీసర్)దే పూర్తి బాధ్యత అని అన్నారు. ఎలాంటి అధికారిక, రాజకీయ వత్తిడులకు లోను కాకుండా ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని, రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు ఇవ్వడం ఒక గొప్ప విషయమని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్దనుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఇది వరకు వివిధ కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక సహాయం పొందిన వారికి తిరిగి రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆర్థిక సాయం పొందేందుకు అర్హత ఉండదని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాస పథకం లక్ష్యాన్ని పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ వారాంతానికి నాగార్జునసాగర్ నియోజకవర్గానికి సంబంధించిన దర్తి ఆబా యోజన పథకం ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో పంపించాలని ఆదేశించారు. ఈ నెల 12న ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే పోటీదారులు నాగార్జునసాగర్ సమీపంలో ఉన్న బుద్ధవనాన్ని సందర్శిస్తున్న దృష్ట్యా బుద్ధవనం, విజయ విహార్‌ల వద్ద శానిటేషన్, లైటింగ్ ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారిని ఆదేశించారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు వ్యక్తిగతంగా ఆహ్వానం పలకాలని స్థానిక సంస్థల ఇంఛార్జ్ అదనపు కలెక్టర్ రాజ్‌కుమార్‌ను ఆదేశించారు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని పునరుద్ఘాటించారు. ప్రత్యేకించి ఎండలో పని చేసే వారికి సౌకర్యాలను కల్పించడంలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. పనిచేసే చోట నీడ, తాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్లు ఉంచాలని తెలిపారు. నీట్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించినందుకు గాను సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. కాగా సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ఈ ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ అప్పటికప్పుడే కొన్ని పరిష్కరించగా, మరికొన్నిటిని సంబంధిత అధికారుల ద్వారా పరిష్కారానికి పంపించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, నల్గొండ ఇన్చార్జి డిఆర్ఓ, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

### పోలీసు గ్రీవెన్స్ డేలో

# పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

## డయల్ యువర్ సైబర్ నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. అలాగే డయల్ యువర్ సైబర్ నేస్తం కార్యక్రమం ద్వారా సైబర్ నేరగాళ్లు చేతిలో మోసపోయిన బాధితులకు సలహాలు సమస్యలు పరిస్కరించబడును. ఎవరైనా బాధితులు సైబర్ మాసాలకు గురి అయితే వెంటనే 1930 గాని, https://www.cybercrime.gov.in గాని సమాచారం అందించాలని కోరారు. ప్రతి సోమవారం 11గంటల నుండి 2 గంటల వరకు సైబర్ బాధితుల కొరకు డయల్ యువర్ సైబర్ నేస్తం అనే కార్యక్రమం ఉంటుందని మీ సమస్యలు తెలుసుకొనుటకు ఫోన్ నంబరు 8712658079 కాల్ చేయగలరని తెలిపారు.

# స్పటిక లింగానికి హారతి ఇస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్య క్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతో పాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

### స్వర్ణగిరిలో వైభవంగా జరిగిన

# శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

### ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని

# కలెక్టర్‌కు మెమోరండం అందజేసిన జేఏసీ



వలిగొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కు ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సోమవారం మెమొరండం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు, ఉద్యమకారుల కుటుంబానికి బస్ సౌకర్యం, వారికి నెలకు 25 వేల రూపాయల పింఛను ఇవ్వాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్, భువనగిరి మండలం అధ్యక్షులు కొండాపురం శ్రీనివాస్, అంతటి రవి మంటి లింగయ్య, జనార్ధన్, గడ్డం మీది పరశురాం, గంధ మల్ల శ్రీనివాస్, చేర్యాల సుగుణమ్మ గంధ మల్ల గోపాల్, పబ్బు స్వామి, కానుకుంట్ల పుష్ప, ఏ.స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నకేశవ స్వామి జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అరూరు గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి జాతర నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టిడి జనార్దన్ రెడ్డి, వేదాంతం రాజ సింహం చార్యులు జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మచ్చగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్, అరూరు గీత కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్, మాజీ ఎంపిటిసి పోయిలపాక చంద్రయ్య, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, మత్స్య కార్మిక సంఘంకార్యదర్శి పిట్టల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కె.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

కోదాడ, మేజర్‌న్యూస్ : కె.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ యన్.రమణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి ఫీజులు లేకుండా కళాశాలలో చేరి, ఉచిత విద్యను అభ్యసించ వచ్చునని, కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థికి ఉచిత హాస్టల్ వసతి సౌకర్యం ఉన్నదని, అమ్మాయిలకు, అబ్బాయిలకు వేరువేరు హాస్టల్స్ ఉన్నాయని తెలిపారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇస్తామని, స్కాలర్షిప్ సౌకర్యం, ఇంటి వద్ద నుండి కళా శాలకు వచ్చే వారికి బస్సు పాస్ సౌకర్యం ఉన్నదని తెలిపారు. జనరల్ గ్రూపులు ఎంపీసీలో 80 సీట్లు, బైపీసీలో 80 సీట్లు, హెచ్ఈసిలో 80 సీట్లు, సిఇసిలో 80 సీట్లు ఉన్నాయని, కళాశాలలో వృత్తి విద్యా కోర్సులలో ప్రతి గ్రూపు నందు 40 సీట్లు ఉన్నాయని తెలిపారు. మొదటి విడత అడ్మిషన్లు మే 30వ తేదీ వరకు జరగను న్నాయని తెలిపారు. కళాశాలలో చేరి అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చునని, కళా శాలకు పని దినాలలో ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు స్వయంగా, ఫోన్ ద్వారా కానీ జాయిన్ కావచ్చునని తెలిపారు. వివరాల కోసం 9705968036, 9963044160 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

### ప్రభుత్వం సీనియారిటీ ప్రకారం

# రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందించాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : ఉద్యోగ విరమణ పొంది ఏడాది కాలం పూర్తి అయిన నేటి వరకు ప్రభుత్వం రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ మంజూరు చేయకపోవడం బాధాకరమని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి చుండూరు ప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కోదాడ ఎస్‌టిఓ కార్యాలయం ఆవరణము నందు నిరసన తెలిపి అనంతరం విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. ఉద్యోగ విరమణ చేసి కుటుంబ బాధ్యతలు, అనారోగ్యాలతో బాధపడుతున్న రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ రాక ఆత్మహత్యలకు పాల్పడుతు న్నారని అన్నారు. కాగా ఏడాది కాలం నుంచి బెనిఫిట్స్ కోసం ఎదురుచూస్తున్న వారికి మంజూరు చేయకుండా ఇటీవల రిటైర్డ్ అయిన ఉపాధ్యాయ సంఘ నాయ కులమని చెప్పుకునే వారు మరికొందరు దొడ్డి దారిన పైరవీల ద్వారా బెనిఫిట్స్ అన్ని మంజూరు చేయించుకున్నారని ఆరోపించారు. అక్రమంగా బెనిఫిట్స్ మంజూ రు చేసిన అధికారులను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. పైరవీల ద్వారా అక్రమంగా లబ్ధి పొందిన వారి నుండి రికవరీ చేసి సీనియారిటీ ప్రాతిపదికన బెనిఫిట్స్ అందించాలని సంఘ పక్షాన ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్‌టిఓకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సమావేశంలో టాప్రా సం ఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు శివరామయ్య, రిటైర్డ్ ఉద్యోగులు గోవిందరావు, మేకల సుధాకర్ రావు, తెల్లాకుల నాగేశ్వరరావు, కే.గోపి, సిరంగి నరసింహారావు, కే.కృష్ణవేణి, టిపిటిఎఫ్ జిల్లా నాయకులు భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడమ్మ తల్లి జాతరకు తరలి వెళ్లిన వెంకేపల్లి భక్తులు





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన భక్తులు కోడూరులో జరుగుతున్న శ్రీ శ్రీ చౌడమ్మ తల్లి జాతరకు సోమవారం తండోపతండాలుగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా భక్తులు చౌడమ్మ తల్లికి రంగురంగుల పువ్వులతో, పసుపు కుంకుమలతో తయారుచేసిన మొక్కు గంపలను తలపై ఎత్తుకొని బేరి మోతలతో, గజ్జల లాగులతో ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ, ఉయ్యాలలు ఊగుతూ, కోలాటాల నడుమ బయలుదేరి వెళ్లారు. అక్కడ తల్లివారికి బోనం చెల్లించిన అనంతరం యాటపోతులను, కోడిపుంజులను బలిహరణ చేసి భక్తులు తమ మొక్కలను తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా చౌడమ్మ తల్లిని కొలవడం జరుగుతుందని అన్నారు. కోడూరు చుట్టుపక్కలగల ఆయా గ్రామాల నుండి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి తల్లి వారి మొక్కులను తీర్చుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని, దైవ చింతనతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో హరిజనుల కులదైవమైన సువర్ణ లక్ష్మి (సవార్‌లచ్చమ్మ) అమ్మవారి పండ గ వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను కలిగి ఉండాలని అలాంటప్పుడే మనిషి మనసు కు ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ గాడుదుల రజిత లింగరాజు యాదవ్, మాజీ జెడ్పిటిసి గుగులోత్ నర్సింగ్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇరుగు అంజ య్య, కుల పెద్దలు కంచనపల్లి సైదులు, దంతాల రామస్వామి, ఇరుగు వెంక న్న, కొంగల బిక్షం, నాయకులు కొమ్మనబోయిన అనిల్ యాదవ్, కనకటి మహేష్ గౌడ్, శీలం మహేష్ గౌడ్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో దోటి నరసింహ మృతి

### నివాళులర్పించిన సిపిఐ నేతలు





చండూర్, మేజర్‌న్యూస్ : సిపిఐ చండూరు మండలం కార్యవర్గ సభ్యులు దోటి వెంకన్న తండ్రి తోటి నరసింహ (80)సోమవారం మధ్యాహ్నం వడదెబ్బ సోకి మృతి చెందారు. దోటి నరసింహ మృతి చెందిన విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నలప రాజు రామలింగయ్య, సిపిఐ మండల కార్య దర్శి నల్పరాజు సతీష్ కుమార్, పార్టీ నాయ కులు చండూరులో నరసింహ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, బరిగెల వెంకటేష్, బండమీది వెంకన్న, సిహెచ్ ఉషయ్య, గంట రమేష్, పెరిక శంకర్, దోటి యాదయ్య, భూతరాజు దేవదాస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తనిఖీలు నిర్వహించిన సీఐ, ఎస్ఐ



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సిఐ కె నాగరాజు, ఎస్ఐ ఎన్.ధర్మల ఆధ్వర్యంలో సోమవారం తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో బాగంగా నంబరు ప్లేట్లు లేకుండా తిరుగుతున్న 20 వాహనాలను పట్టుకున్నారు. నంబరు ప్లేట్లు లేకుండా వాహనాలను నడపారాదని ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్లను కలిగి ఉండాలని లేనిచో వాహనాలని జప్తు చేస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపరాదని, పబ్లిక్ ప్లేసుల్లో మద్యం సేవించరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు. అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ, ఎస్ ఐ తెలిపారు.

# ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

## రోటి గడ్డ తండాలో సీసీ కెమెరాలు ప్రారంభం

### ప్రజలు పోలీసులకు సహకరించాలి

### నాంపల్లి సీఐ రాజు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని నాంపల్లి సీఐ రాజు అన్నారు. సోమవారం రోటి గడ్డ తండాలో గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. నేరాలను అరికట్టేందుకు అవి ఎంతో ఉపయోగపడతాయని సిఐ రాజు, ఎస్.ఐ.బి.యాదయ్య ఉన్నారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తులు కనబడిన గంజాయి వ్యక్తులు కనబడిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇస్లావత్ పద్మపుల్ సింగ్‌నాయక్, చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నరసింహారెడ్డి, కాసారపు మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హరిప్రసాద్, కైలాస్, రవీందర్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు ఉన్నారు.

# కామ్రేడ్ బ్రహ్మం ఆశయ సాధనకు యువకులు కృషి చేయాలి

## – సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః కామ్రేడ్ రామిశెట్టి బ్రహ్మం ఆశయ సాధనకు యువకులు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు.సోమవారం పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో కామ్రేడ్ బ్రహ్మం 23వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు బ్రహ్మం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ బ్రహ్మం నిరంతరం కార్మికుల సమస్యలు, వారి హక్కుల



కొరకు అనేక ఉద్యమాలు చేశాడని, సిపిఐ బలోపేతానికి కృషి చేశాడని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జక్కుల రమేష్, సిపిఐ నాయకులు సోమగాని కృష్ణ, జడ వెంకన్న, జక్కుల శ్రీను,సురేందర్, మురళీ, వీరనారాయణ,మామిడి నర్సయ్య, నరసింహారావు, యల్లావుల రమేష్, కాశయ్య, గోపనబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సిడిపివోకు సిఐటియూ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందచేత



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః ఈ నెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్స్ పాల్గొనున్నారని సిఐటియూ అనుబంధ అంగన్‌వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు సోమవారం ఐసిడిఎస్ అధికారి రేఖల మమతకు సమ్మె నోటీస్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియూ నాయకులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మికులు పాల్గొనన్నుట్లు తెలిపారు. అంగన్‌వాడీలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని వారు ఆరోపించారు. కార్యక్రమంలో మల్లు గౌతమ్‌రెడ్డి, బొందు పార్వతి, ప్రమీల, స్వరాజ్యం, సైదమ్మ, అరుణ, రషిదా, విజయలక్ష్మి,విజయ, రాధాబాయి పాల్గొన్నారు.

# రాజకీయ జోక్యం లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని బియస్పీ నియోజకవర్గ ఇంచార్జి పుట్టల దినేష్ అన్నారు. సోమవారం బియస్పీ నియోజకవర్గ అధ్యక్షులు నాలి నాగ రాజు ఆధ్వర్యంలో బియస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దినేష్ మాట్లాడతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బియస్పీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక గ్రామసభ ద్వారా పంచాయతీ కార్యదర్శి ఎంపిక చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బియస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గాలిబ్ పాల్గొన్నారు.


# పోలవరం పనులను పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం నిర్మాణ పనులను పరుగులు పెట్టిస్తున్నారని మాజీ మంత్రి పీతల సుజాత పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పీతల సుజాత మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు దేశానికే ఒక ఆదర్శమైన ప్రాజెక్టు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పోలవరం ప్రాజెక్టు ఒక కలగానే మిగిలిపోతూ వస్తోంది. సీఎం చంద్రబాబు ఒక సంకల్ప బలంతో పోలవరం ప్రాజెక్టు పనులను వేగంతంగా ముందుకు తీసుకెళ్లున్నారు. త్వరగా ఈ ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేయాలన్నదే చంద్రబాబు ఆకాంక్ష. పోలవరం ద్వారా వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు చంద్రబాబు కృాఎషి చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నీరు చివరి ఆయకట్టు వరకు చేరాలన్నదే ఆయన ఆశయం. పోలవరం రాష్ట్రాన్ని కరవు నుండి కాపాడే ఒక సంజీవని వంటిది. చిత్తశుద్ధి గల నాయకుడితోనే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సాధ్యమవుతుంది. ఆ చిత్తశుద్ధి గల నాయకుడే చంద్రబాబు. గత వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పట్ల చాలా నిర్లక్ష్యం వహించింది. వైసీపీ హయాంలో పోలవరం నిర్మాణానికి కేటాయించిన నిధుల్ని దారి మళ్లించారు. రివర్స్ టెండరింగ్ ద్వారా రూ.25 వేల కోట్ల వ్యయ భారాన్ని మోపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయడంతో నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. జగన్ నిర్లక్ష్యం వల్లనే డయాఫ్రంవాల్ కొట్టుకుపోయింది. చంద్రబాబు అధికారంలోకి రాగానే నూతన డయాఫ్రం వాల్ పనులు రూ.990 కోట్లతో చేపట్టారు. వైసీపీ నిర్లక్ష్యం కారణంగా గత ఐదేళ్ల కాలంలో రూ.45 వేల కోట్ల పంటల్ని రైతులు నష్టపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పోలవరం నిర్మాణ పనులు అత్యంత నాణ్యతతో చేయిస్తోంది. చంద్రబాబు రాత్రింబవళ్లు పోలవరం పనులపై సమీక్షలు చేస్తున్నారు. పనులు జడ్ స్పీడ్ తో పరుగులు పెట్టిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 11 నెలల్లోనే కేంద్రం రూ.12,157 కోట్లు ఇచ్చేలా చంద్రబాబు ఒప్పించారు.

# పంట నష్టం వివరాలను ఇవ్వండి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలపై మంత్రి కొలుసు పార్థసారథి స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని జిల్లాల కలెక్టర్‌లను అకాల వర్షాలపై రిపోర్ట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారన్నారు. రంగు మారినా కూడా ధాన్యాన్ని కొనాలని సీఎం ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. విపత్తుల నిర్వహణ వర్షాలు.. పిడుగులకు సంబంధించి ఎప్పటికప్పుడు అలెర్ట్ చేస్తోందన్నారు. ఇంకా మెరుగ్గా విపత్తుల నిర్వహణ శాఖ వాతావరణం వివరాలు ఇవ్వాలని సీఎం సూచించారన్నారు. అధిక వర్షాలు వచ్చినప్పుడు ధాన్యం తడవడంతో , పంటనష్టం జరుగుతుందన్నారు. రేపటికి పూర్తి సమాచారం ఇవ్వమని సీఎం ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రాణ, ఆస్తి నష్టానికి వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, వడగాలులు, ఉరుముల, పిడుగుపాట్లు వంటి 30 సేవలు విపత్తు నివారణ శాఖ అందించాలని సీఎం సూచించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న గ్రాడ్యుయేట్‌లకు ఒక కామన్ టెస్ట్ పెట్టి పరిశ్రమల్లో ఉద్యోగాలు వచ్చేలా ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వం అవసరం అయితే ఒక ఏజెన్సీ సహాయంతో పరీక్ష నిర్వహణపై దృాఎష్టి పెడుతుందని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి కోసం పనిచేయడం, ముఖ్యమంత్రి మెప్పుకోసం పని చేయడం జరిగేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజల్ సంతృాఎప్తి, సేవలు మెరుగుగా అందించటం ద్వారా ప్రజల సంతృాఎప్తి అనే అంశంపై పనిచేస్తోందని వెల్లడించారు. వేలమంది లబ్దిదారుల అభిప్రాయం ్తీసుకున్నామని.. ప్రజల్లో సంతృాఎప్తిప్పెరుగుతోందన్నారు. ఎన్టీఆర్ భరోసాపై ఎక్కువ పర్సెంటేజే పెరిగిందన్నారు. రెవిన్యూ, హౌసింగ్‌పై సీఎం రివ్యూ చేశారని... ఈ శాఖలపై కూడా ప్రజల్ సంతృాఎప్తి శాతం పెరిగిందని చెప్పుకొచ్చారురర. వాట్సప్ గవర్నెన్స్‌పై ఏడు లక్షల అప్లికేషన్‌లు వచ్చాయన్నారు. ఐదు లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు వినూత్న కార్యక్రమం ప్రభుత్వం చేస్తోందని తెలిపారు. రాబోయే పరిశ్రమలకు స్కిల్ ఉన్నవారిని గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జాబ్ డేటా యాప్ తయారుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. స్కిల్ టెస్ట్ కోసం ప్లాట్ ఫాం ఏర్పాటు చేస్తామన్నారు.

# బీసీల హక్కులను కాంగ్రెస్ తుంగలో తొక్కింది



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృాఎత్వంలో ఇటీవలే తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం కులగణన అని బీజేపీ రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ తెలిపారు. ఈ గొప్ప కార్యానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నా సందర్భంగా కృాఎతజ్ఞతలు తెలిపారు. బీసీ కులానికి చెందిన సంఘాలు దశాబ్దాల కాలం నుంచి వేచి చూస్తున్న తరుణంలో ప్రధాని మోదీ ఇలాంటి మంచి నిర్ణయం తీసుకోవడం శుభతరుణమని అన్నారు. 60 శాతం ఉన్న బీసీలకు ఉన్న హక్కులను పరిరక్షించేందుకు ఇతర సంక్షేమ పథకాల అమలు కోసం మోదీ మంచి నిర్ణయం తీసుకున్నారని పాకా సత్యనారాయణ వ్యాఖ్యానించారు. 1931నుంచి ఎలాంటి గణంకాలు తీసుకోకుండా బీసీలను ఊహ జనకంగా మాత్రమే ఉంచారని పాకా సత్యనారాయణ అన్నారు. సోమవారం విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో పాకా సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నిర్లక్ష్యంతో బీసీలకి అన్యాయం జరిగిందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితా ఆధారంగా గణంకాలు చేయటం వల్ల మంచి ఫలితాలు ఉంటాయని వివరించారు. 102వ రాజ్యాంగ సవరణ ఆధారంగా బీసీలకు ఉన్న హక్కులను ఇప్పుడు ఉన్న గణంకాలతో సరిచేయడం సాధ్యమవుతుందని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో బీసీలకు ఉన్న హక్కులను సైతం కాంగ్రెస్ తుంగలో తొక్కిందని పాకా సత్యనారాయణ విమర్శించారు. బీసీలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్‌కి దక్కిందని పాకా సత్యనారాయణ విమర్శలు చేశారు.

## ప్రశాంతంగా పీపీటీ ప్రవేశ పరీక్ష



భువనగిరి, మేజర్‌న్యూస్ : పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వారి ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లా కేంద్రంలోని తీరందాస్ గోపి విజ్ఞాన కేంద్రం భువనగిరిలో టీఎస్ యుటిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవేశ పరీక్షకు సంబంధించిన ప్రశ్న పత్రాలను టీఎస్ యుటిఎఫ్ యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య మరియు మెతుకు సైదులు ఆవిష్కరించరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా రాష్ట్రంలోని అనాథ, పాక్షిక అనాథ మరియు నిరుపేద విద్యార్థులకు ఉచితంగా, నాణ్యమైన, రెసిడెన్షియల్ విద్యను ఈ ట్రస్ట్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా దరఖాస్తుచేసుకున్న విద్యార్థులు హాజరయ్యారని ప్రశాంతంగా ఈ పరీక్ష నిర్వహించినట్లు వారు తెలిపారు. వారం రోజులు లోపు ఈ పరీక్షకు సంబంధించిన ఫలితాలను వెల్లడిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిపిటి పరీక్ష పరిశీలకులు వి.రమ్య, జిల్లా కార్యదర్శి దొడ్డి స్వామి, ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.కరుణాకర్, సభ్యులు గుజ్జ బాలయ్య, జిల్లా కమిటీ సభ్యులు కంచుగట్ల వెంకన్న, సీనియర్ నాయకులు ఐలేని సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మహిళల ఆత్మ గౌరవాన్ని భంగపరిచే

## అందాల పోటీలను విరమించుకోవాలి

### - పిఓడబ్ల్యు, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, ఐద్వా



భువనగిరి, మేజర్‌న్యూస్ : మే 7 నుంచి 30 వరకు తెలంగాణలో హైదరాబాదులో జరుగుతున్న 72వ మిస్ వరల్డ్ పోటీలను విరమించుకోవాలని పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు రాచకొండ సీతా ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కార్యదర్శి బండి జంగమ్మ ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు శోభన సబిత సమావేశమై వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో రోజు మహిళలపై, అత్యాచారాలు, జరుగుతుంటే అరికట్టలేని పాలకులు బాధలతో, ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న మహిళల్ని రక్షించడంలో చిత్తశుద్ధి లేదని కానీ అందాల పోటీలు నిర్వహించి రాష్ట్రంలో ఉన్న ప్రజల మీద భారం వేసి పనికి అన్నారు. ఈ పోటీలకు సుమారు 250 కోట్లు ఖర్చు అవుతుందని వీటిని మహిళా సంక్షేమానికి ఖర్చు చేస్తే మహిళల అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. శ్రమైక జీవన సౌందర్యానికి ప్రాధాన్యత నిచ్చే మహిళలను తల్లిగా, గౌరవించే ఈ దేశంలో అర్ధ నగ్నంగా అంగాంగం కొలిచి సౌందర్య వతులుగా ప్రకటించే మిస్ వరల్డ్ పోటీలను ఈ దేశం మహిళలు ఎంత మాత్రం సహించరని ఇది వారి ఆత్మ గౌరవానికి భంగకరమైనదని కృత్రిమ సాధువుల ద్వారా సాదానాల ద్వారా రంగు, ఎత్తు పెంచుకోవచ్చు అన్న బ్రమలను మహిళల్లో, పిల్లలలో, పెంపొందించడమే లక్ష్యంగా అడ్వర్టైజ్మెంట్లకు పనికొచ్చే ఫ్యాషన్ ప్రపంచ ప్రచార సాధనాలుగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు. తెలంగాణ మహిళ ఆత్మ గౌరవ పోరాటానికి స్ఫూర్తి. అందాల పోటీలు ఉమెన్ ఎంపవర్మెంట్ కు సంకేతం కాదు. మహిళల వ్యక్తి వ్యక్తిత్వాన్ని కించపరిచే ప్రపంచ సుందరి పోటీలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఐ డబ్బులు జిల్లా అధ్యక్షురాలు శోభన సబిత తదితరులు పాల్గొన్నారు.

### రజక వృత్తిదారుల సంఘం

## రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వడ్డేబోయిన వెంకటేష్



భువనగిరి, మేజర్‌న్యూస్ : హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం టిపిఎస్కె హాల్లో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం శనివారం రోజున జరిగినది. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పనిచేస్తు వారి హక్కుల సాధన కోసం నిర్విరామంగా పనిచేస్తున్నటువంటి జిల్లా కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్‌ని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నందున రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీ నుండి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు చేసినటువంటి అర్హత కలిగినటువంటి అందరికీ రాజకీయ జోక్యం లేకుండా అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా లాండ్రీలకు, ఇస్త్రీ షాపులకు ప్రభుత్వ అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకం సంబంధించినటువంటి బకాయిలు పెండింగ్లో అధిక మొత్తంలో బిల్లులు వస్తున్నాయని అట్టి బిల్లులు వృత్తిదారులు చెల్లించాలని కరెంట్ అధికారులు చేస్తున్న వేధింపుల వెంటనే ఆపి పాత బకాయి బిల్లులు ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ప్రవేశపెట్టిన మోడరన్ మేకనైజ్ లాండ్రీ పథకం రాష్ట్రవ్యాప్తంగా 141 మున్సిపాలిటీలలో సుమారు రూ.200 కోట్లతో నిర్మాణం చేపట్టినటువంటి ఆధునాతన దోబిఘాట్ల పథకం ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేసిందని వెంటనే ఆ పథకం ద్వారా మంజూరైన పనులు జరిగి వివిధ రూపాల్లో బిల్డింగ్ల నిర్మాణం వరకు జరిగాయని వాటికి వెంటనే నిధులు కేటాయించి పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల నిజామాబాద్ జిల్లాతో పాటు మరికొన్ని జిల్లాలో వీడీసీల పేరుతో గ్రామ అభివృద్ధి కమిటీల్లో వృత్తిదారులపై సాగిస్తున్న దౌర్జన్యాలను, సాంఘిక బహిష్కరణలను ఆపాలని వీడిసిల వేధింపుల నుంచి కాపాడేందుకు ప్రభుత్వం తగిన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రజక వృత్తిదారులకు ప్రభుత్వం వెంటనే రక్షణ చట్టం చేయాలని దాడులు, దౌర్జన్యాల నుంచి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్న వడ్డేబోయిన వెంకటేష్‌ని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన నందున వారు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## "ఆసరా పింఛన్లు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలి

### బిజెపి జిల్లా నాయకులు చికిలం మెట్ల అశోక్



చిట్యాల, మేజర్‌న్యూస్ : ఆసరా పెన్షన్లు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా మాజీ అధికార ప్రతి నిధి చికిలం మెట్ల అశోక్ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దివ్యాం గులు, వృద్ధులు ఆసరా పింఛన్ల కోసం పోస్ట్ ఆఫీస్ దగ్గరికి వెళ్లలేక, అతి కష్టం మీద వెళ్లినా అక్కడ సరియైన సౌకర్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన తీసుకపోయే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఆసరా పింఛన్లు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని, ఆసరా పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో అశోక్ డిమాండ్ చేశారు.

### అంబేద్కర్ విగ్రహావిష్కరణకు

## బీసీ నేత జూకంటికి ఆహ్వాన పత్రిక అందజేత

రాజపేట, మేజర్‌న్యూస్ : నేడు రాజపేట మండల రేణికుంట గ్రామంలో నిర్వహించే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా రావాలని ప్రముఖ అంబేద్కర్ వాదులు కరాటే బాలు, మన్నె కిష్టయ్య సురేష్‌లు సోమవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ను కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పాటు పడుతూ రాజ్యాధికారానికి బాటలు వేసుకోవలసిన బాధ్యత నేటి బహుజన సమాజం పై ఉందన్నారు. రేణికుంటలో నిర్వహించబోయే విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి మండల పరిధిలోని ప్రజలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.



## ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న పలు దుకాణాలకు జరిమానా



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను ఆదేశాల మేరకు సోమవారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పలు షాపులలో నిషేధిత ప్లాస్టిక్ అమ్మకాలను తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వాడుతున్న పలు దుకాణదారులకు జరిమానా విధించారు. ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్స్పెక్టర్ మెడబోయిన శ్రవణ్ కుమార్, వార్డ్ ఆఫీసర్ సురేష్, సానిటరీ జవాన్ ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల చట్టాలను తక్షణమే రద్దు చేయాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయ్యన్న

చిట్యాల, మేజర్‌న్యూస్ : నార్కట్‌పల్లి మండలంలోని శేరిబాయిగూడెం గ్రామంలో సిపిఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో 139వ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి అలుగుబెల్లి లింగారెడ్డి జెండాను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు నల్ల కార్మిక చట్టాలను తీసుకోచ్చి కార్మికుల జీవితాలతో అట లాడుతుందని, లేబర్ కోడ్‌ను నల్ల చట్టాలను తక్షణమే రద్దు చెయ్యాలని కార్మికులంతా ఏకం కావాలని పోరాడి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఈ నెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెలో కార్మికులు, కర్షకులు, రైతులు, ప్రతి ఒక్కరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వం మీద పోరాటం చేయవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి శంకర్, ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి బోల్లెదు సైదులు, శాఖ సహాయ కార్యదర్శి వీరనేని శంకరరావు, శ్రీను,పులిపెల్లి రాఘవరెడ్డి, ఆదిరెడ్డి, చలపతి రెడ్డి, భగవంతు రెడ్డి, వెలిదండ వెంకటరెడ్డి, పులిపిల్లి వెంకటరెడ్డి, సింహం, శాఖ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కార్మికులకు అండ సిఐటియు జెండా

## - సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు

## - ఈనెల 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



మునుగోడు, మేజర్‌న్యూస్ : కార్మికుల హక్కుల సాధన కోసం కార్మికుల పక్షాన నిరంతరం పోరాడే జెండా సిఐటియు జెండా అని సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు అన్నారు. సోమవారం మే డే వారోత్సవాల్లో భాగంగా మునుగోడు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఉన్న జెండాను గ్రామపంచాయతీ కార్మికులు, భువన కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వాలు అందించాల్సిన సంక్షేమ పథకాలు అందించకుండా కార్మికుల హక్కులను ప్రభుత్వలు కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నాయని విమర్శించారు. కార్మికులకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను కార్మికుల సద్వినియోగం చేసుకోవాలని కార్మికులకు సూచించారు. కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించేది సిఐటియు అని అన్నారు. కార్మికులకు ఎక్కడ అన్యాయం జరిగిన సిఐటియు అండగా ఉంటుందని అన్నారు. ఈనెల 20న దేశవ్యాప్త సమ్మెకు అన్ని వర్గాల కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి, జీడిమడ్ల సైదులు, నూకల పెద్దమ్మ, అండాలు, అరుణ, పెరమళ్ళ రాజు, వేముల విజయ్, పావని, సంపూర్ణ, యాదమ్మ, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్‌కి వినతి అందజేసిన సిపిఐ ఎం నాయకులు

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో అనుమతులు లేకుండా ఇష్టా రాజ్యాంగ మట్టి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం నల్గొండలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందచేయడం జరిగింది. గ్రామంలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఫ్యాబిక్స్ కంపెనీకి మైనింగ్ అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమి గుట్టల నుండి వేల ట్రిప్పుల మట్టి కొడుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవరిస్తున్నారని, పర్మిషన్ ఉందా ఉంటే ఎన్ని ట్రిప్‌లకు ఉంది అని పరిశీలించలని కోరారు.ఒక వైపు ప్రభుత్వ ఆదాయంకు గండి కొడుతూ, పర్యావరణం దెబ్బతిస్తున్నారన్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, సిపిఎం గ్రామశాఖ నాయకులు దేశబోయిన నర్సింహా, అరూరి శంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి నిరుపేదలకు ఓ వరం

## కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు అన్నారు. మండల పరిధిలోని పలువురు ఇటీవల అనారోగ్యానికి గురై ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, యువజన కాంగ్రెస్ నాయకులు జిట్టగోని సైదులు, దుబ్బ ప్రభాకర్ పాల్గొన్నారు.

# అలుపెరగని విద్యా యోధుడు సీతారామ్‌రెడ్డి



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌: ముద్దుగా అందరూ ఎంబిఏ అని పిలుచుకునే పట్టణానికి చెందిన కొణతం సీతారామ్‌రెడ్డి ఉన్నత చదువు అభ్యసించాలని ఎంబిఏ పూర్తి చేసి తన భవిష్యత్తు కోసం ఉన్నత ఉద్యోగ,ఉపాధి, వ్యాపార అవకాశాలు ఎన్ని వచ్చిన పుట్టిన ఊరుకు ఏదో చేయాలన్న సంకల్పంతో సొంత ఊరు నేరేడుచర్లకు వచ్చి అప్పటికే ప్రాథమిక విద్యతో చైతన్యం పొందిన ఈ ప్రాంత ప్రజలకు ఉన్నత విద్యను అందించి తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా దగ్గరలోనే ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాన్ని కల్పించి,విద్యతోనే ప్రతి కుటుంబం అభివృద్ధి చెందుతుదన్న విశ్వాసంతో విద్య అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్న లక్ష్యంతో మొట్టమొదటిసారిగా అరవింద డిగ్రీ కళాశాలను స్థాపించి నేరేడుచర్ల, పాలకవీడు,గరిడేపల్లి మండలాలలోని ఎందరో విద్యార్థుల కలలను సాకారం చేసే గొప్ప ప్రయత్నం ప్రారంభించి ఆటుపోట్లతోనే విజయం సాధించి మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో టెక్నాలజీని చేరువ చేయాలన్న లక్ష్యంతో ఎంతో ఆర్థిక వ్యయ ప్రయాసాలకోర్చి పట్టణాలకు ధీటుగా బిసిఏ కోర్సును ప్రారంభించి, పెద్ద పెద్ద విద్యాసంస్థలే ఒకటి,రెండు సంవత్సరాల్లోనే కోర్సును మూతవేసిన సుదూర ప్రాంతాల నుండి నమ్మి వచ్చిన విద్యార్థులకు అన్యాయం చేయవద్దన్న ఉద్ధేశ్యంతో తాను ఆర్థికంగా కరిగిపోతూనే చివరి ప్రయత్నం వరకు కోర్సును కొనసాగించి అనంతరం ప్రాథమిక స్థాయిలో ఈ ప్రాంత ప్రజలకు,భావిభారత విద్యార్థులకు ఆంగ్ల మీడియం విద్యను పరిచయం చేసేందుకు శ్రీవాణి విద్యాసంస్థ పేరుతో ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక విద్యను బోధించే ప్రయత్నం చేపట్టి వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దుతూ ఉన్నత విలువలు, ఉన్నత లక్ష్యాలు,అత్యున్న విద్యా ప్రమాణాలతో నూతన ఒరవడిలో దూసుక పోతున్న శ్రీవాణి విద్యాసంస్థ అధినేతగా పసి అడుగులతో ప్రారంభించే విద్యార్థులను భావిభారత పౌరులుగాతీర్చిదిద్దుతూనేరేడుచర్ల,పాలకవీడు,గరిడేపల్లి మండలాలలోని అన్ని గ్రామాల ప్రజల మన్ననలు పొందుతూ,సామాజిక సేవలోను నేనున్నాన్న అభయహస్తంతో ముందుంటూ అందరి మన్ననలు పొందుతున్నారు సీతారామ్‌రెడ్డి. ఉన్నత చదువులు చదివి గొప్ప అవకాశాలు కళ్లముందు ఉన్న అనుకన్న లక్ష్యం తన ప్రాంత బాగుకోసం తను ఎంచుకున్న విద్యాసేవను ముందుకు నడుపుతున్న సీతారామ్‌రెడ్డి ఆశయం అవిరళంగా కొనసాగాలని వారి అభిమానులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే స్ఫూర్తితో మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన డిసిసిబి చైర్మన్

## - రూ.20,000 చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన చైర్మన్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఊకొండి గ్రామానికి చెందిన మర్రి మురళి, బింగి మత్స్యగిరి అనే ఇద్దరు యువకులు ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సోమవారం మృతి చెందిన కుటుంబ సభ్యులకు తన వంతుగా చెరొక ఇరవై వెయ్యిల చొప్పున మొత్తం రూ.40,000/-ల ఆర్థిక సహాయాన్ని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో పంపించి మానవత్వం చాటుకున్నారు. ఇట్టి నగదును స్థానిక కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నడిపెల్లి యాదగిరి, మాజీ ఎంపీపీ మేడి నాగలక్ష్మి యాదయ్య, మాజీ సర్పంచ్ నిమ్మల స్వామి, భీమగోని స్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు మాధగోని రుషికేష్, కాంగ్రెస్ నాయకులు మాధగోని దేవలోకం, బోయపల్లి వెంకన్న, బోయపల్లి శంకర్, బొడ్డుపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య పుట్టినరోజు బ్రెడ్లు, పండ్లు, కూల్ డ్రింక్స్ పంపిణీ



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలంలోని హాలియా గ్రామంలోని వృద్ధులకు, రోడ్డుపై ఉన్న అనాథలకు, దివ్యాంగులకు జనపాటి శివయ్య పుట్టినరోజు సందర్భంగా బ్రెడ్డు పండ్లు, కూల్ డ్రింక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వతంత్ర బాబు, శంకర్, మహేష్, లింగయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యుత్‌కు అంతరాయం

## ఏఈ అబ్దుల్ హబీబ్



దామరచర్ల, మేజర్‌న్యూస్ : విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఏఈ అబ్దుల్ హబీబ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. నేడు దామరచర్ల సబ్ స్టేషన్ పరిధిలో గల నర్సాపురం ఫీడర్ కింద ఉన్న గ్రామాలు రాజాగట్టు, నర్సాపురం, శాంతినగర్ మొదలగు గ్రామాలకు ఉదయం 6:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఎందుకంటే ఆ లైన్ కింద 11/ కెవి పోల్స్ వేయడం జరుగుతుందని కనుక అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని తెలియజేశారు.

సూర్య



### మాజీ ఎమ్మెల్సీ

# యేగ్గే మల్లేష్ తీరు తీవ్ర అభ్యంతకరం

**- ఈ నెల 15 న గుట్టలో కురుమ కులస్తులు సమావేశం**

**- గుట్టలో కురుమ సత్రం ఏర్పాటుకు సన్నాహకం**

**- కురుమ సంఘం రాష్ట్ర నాయకుడు కర్రె వెంకటయ్య,**

**జిల్లా ఉపాధ్యక్షుడు పేరపు రాములు**



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అని చెప్పుకునే మాజీ ఎమ్మెల్సీ యేగ్గే మల్లేష్ తీరు తీవ్ర అభ్యంతకరం కురుమ సంఘం రాష్ట్ర నాయకుడు కర్రె వెంకటయ్య, కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పేరపు రాములు కురుమ, మాజీ జడ్పీటీసీ తోటకూరి అనురాధ అన్నారు. సోమవారం గుట్టలో మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కురుమ ట్రస్టు బోర్డు చైర్మన్‌గా ఉండి డబ్బులు దోచుకుంటు న్నారని అన్నారు. మన్సూరాబాద్‌లో కురుమ సంఘం సంబంధించిన హాస్టల్ భవనాన్ని లీజుకు ఇచ్చి డబ్బులు వసూలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. హాస్టల్‌లో విద్యార్థుల వద్ద నెలసరి పీజులు వసూళ్లకు పాల్పడుతున్నాడని తెలిపారు. కొమురవెల్లిలో కురుమ సత్రాలకు సంబం ధించిన డబ్బుల లెక్కలు తేల్చాలని ప్రశ్నించారు. కురుమల కులస్తులను వాడుకుని పదవులు అనుభవించారే తప్ప కురుమ కులస్తులకు ఆయన చేసిందేమీ లేదని తెలిపారు. గుట్టలో ఉన్న చండీశ్వర భవనం పేరుతో తమ స్వంత భవనాలను నిర్మించుకున్నామని వారు చెప్పడం సరైంది కాదన్నారు. భవనం వద్ద కురుమ కులస్తులు రావొద్దని చెప్పడం అవమా నంగా ఉందన్నారు. ఈ నెల 15 యాదగిరిగుట్టలో సమావేశం ఏర్పాటు చేసి కురుమ సత్రం నిర్మాణానికీ కమిటీ వేయనున్నామన్నారు. ఈ సమా వేశానికి జిల్లా కురుమ కులస్తులు అందరిని ఆహ్వానిస్తున్నామని అన్నారు. గుట్టలో కురుమ సత్రం భవనం ఏర్పాటు పై చర్చించుకుంటామని అన్నారు. ఎమ్మెల్సీ యేగ్గే మల్లేష్ తీరు కురుమ కులస్తుల్లో అభ్యంతకర మని ఆరోపించారు. ఇన్ని రోజులుగా చండీశ్వర భవనం కురుమ కులస్తులు వినియోగించు కున్నామని, ఇప్పుడు ఆ భవనం కేవలం మా సొంత భవనమని చెప్పుకుంటూ, ఆ భవనం విక్రయిస్తామని చెప్పడం అత్యంత బాధాకరమని అన్నారు. ఇదే విషయం గతంలోనే చెబితే నూతన కురుమ సత్రం నిర్మించుకునే వాళ్లమని అన్నారు. చండీశ్వర భవనం ప్రారంభోత్సవ సమయంలో కురుమ కులస్తులమంతా సంఘం నుంచి డబ్బులు ఖర్చు పెట్టుకుని వచ్చామని అన్నారు. కురుమ సంఘం భవనమే భావించామని అన్నారు. తీరా ఆ భవనం పై కురుమ కులస్తులను అనుమతి లేదని చెప్పడం బాధాకరమని అన్నారు. ఎగ్గే మల్లేష్ చేసిన ఘటనతో స్వామి దేవస్థాన పరిదిలో కురుమ కులస్తులకు భవనం లేకుండా పోయిందని విమర్శించారు. ఆలేరులో దొడ్డి కొమురయ్య విగ్రహం నిర్మాణానికీ వెళ్లేందుకు వెళితే యేగే మల్లేష్ కురుమ కులస్తులు, దొడ్డి కొమురయ్య ను అవమాన పరిచే విధంగా మాట్లాడాడని తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆయన తీరు పై జిల్లా కురుమ కులస్తులు వ్యతిరేకిస్తున్నా రన్నారు. ఈ సమావేశానికి పార్టీలకతీతంగా కురుమ కులస్తులు పాల్గొనా లని అన్నారు. ఆలేరు పట్టణ కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గిడి శ్రీశైలం కురుమ, కొన్నే మల్లేష్ కురుమ, మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, ఎంపీటీసీ బీర్ల మహేష్, నాయకులు సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర సరిహద్దు వద్ద ప్రత్యేక తనిఖీ

## ధాన్యం అక్రమ రవాణాకు చెక్



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : ఏపీ నుంచి తెలంగాణకు ధాన్యం రాకుండా నాగార్జునసాగర్ పోలీసులు అడ్డుకుంటున్నారు. ఈ మేరకు నాగార్జునసాగర్ కొత్త బ్రిడ్జి అంతరాష్ట్ర సరిహద్దు వద్ద ప్రత్యేక తనకి కేంద్రాన్ని ఏర్పాటు చేసి వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. ఆంధ్ర నుంచి తెలంగాణలోకి ధాన్యం రాకుండా సరిహద్దు వద్ద పోలీసులు ఆంక్షలు విధించారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న బోనస్‌కు ఆశపడి ఆంధ్ర నుంచి తెలంగాణలోకి ధాన్యం అక్రమ రవాణాకు దళారులు ఆసక్తి చూపిస్తూ ఉండటంతో ఇతర రాష్ట్రాల ధాన్యం తెలంగాణలో విక్రయించేం దుకు అనుమతి లేదనీ అక్రమంగా తరలిస్తే పోలీసులు కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీ - తెలంగాణ సరిహద్దు వద్ద తనిఖీ కేంద్రం ఏర్పాటు చేశారు. ధాన్యం అక్రమ రవాణాకు పాల్పడి తే కఠిన చర్యలు తీసుకుంటామంటూ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక రైతుల మేలు కోసం సన్నధాన్యం క్వింటాకు రూ. 500ల బోనస్, మద్దతు ధర రూ. 2320 ప్రకటించగా, ఇదే అదనుగా కొంతమంది దళారులు ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేసి ఐకేపీ కేంద్రాలలో రైతుల పేరిట ధాన్యాన్ని పోసి మద్దతు ధర, ప్రభుత్వం ప్రకటించిన బోనస్ తెలంగాణ రైతులను కాదని ఆంధ్ర దళారులు అక్రమంగా కాజేస్తున్నారన్న ఉద్దేశంతో దీని నివారణకై ప్రభుత్వ ఆదేశాలతో తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల ధాన్యాన్ని తెలంగాణకు రాకుండా కట్టుదిట్టం చేశారు.

# గొంగిడి మహేందర్ రెడ్డి పై ప్రత్యేక పాట ఆవిష్కరణ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఈనెల 8వ తేదీన డిసిసిబి ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో ఆయన అభిమానులు కళాకారులు తీసినటువంటి ప్రత్యేకమైన పాట సిడిని సోమవారం గొంగిడి నివాసంలో గొంగిడి మహేందర్రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తన అభిమానులు, పార్టీ కార్యకర్తలు తన జన్మదినోత్సవం సందర్భంగా తీసినటువంటి ఈ పాట ఎంతో ఆనందాన్ని ఉత్సాహాన్ని కలిగించిందని అన్నారు. తాను జీవితాంతం పార్టీ కోసం, ఆలేరు ప్రజల కోసమే అంకితమై పని చేస్తానని, నియోజకవర్గంలోని యువత, మహిళలు, రైతులు, కార్మికుల కోసం ఎప్పటికీ తాను అండగా ఉంటారని అన్నారు. ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ఏ కష్టం వచ్చినా నేరుగా తన వద్దకు రావచ్చని పగలు రాత్రి 24 గంటలు తన తలుపులు తెరిచే ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేస్తున్నారని ఆయన అన్నారు. కళాకారులు, గాయకుల యొక్క ప్రతిభ ఎనలేనిదని కొనియాడారు. ఈ సందర్భంగా పాట రాసిన రచన బైరపాక స్వామి, పాడిన గాయకులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సిడిని ఆవిష్కరించి అభిమానులతో ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య, నాయకులు ఇమ్మడి రాంరెడ్డి, గడ్డమీది రవీందర్ గౌడ్, శిఖ శీను, పాపట్ల నరహరి, శ్రీధర్ గౌడ్, బీర్ల మహేష్ పాల్గొన్నారు.

# భువనగిరి నియోజకవర్గ సమస్యల పై చర్చ

**- ఎంపి చామల**



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన కేంద్ర రోడ్లు మరియు రవాణా మంత్రిత్వ శాఖ మంత్రివర్యులు నితిన్ గడ్కరీని హైదరాబాద్‌లో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆయనను కలిసారు. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ పరిధి లోని పలు సమస్యలను ఎంపి చామల కిరణ్ వారికి ఈ వివరించారు. వారి ఆయన ప్రస్తావించిన అంశాలు. యాదగిరిగుట్ట కారిడార్ అభివృద్ధిపై చర్చ భువనగిరి పార్లమెంటు పరిధిలోని యాదగిరి గుట్ట ఆలయ పరిసర కారిడార్ ప్రాంతంలోని రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను కేంద్ర మంత్రికి వివరించారు. ప్రాచీన దేవాలయాలు, వారసత్వ గ్రామాల మధ్య సరైన రహదారి కనెక్టివిటీ లేకపోవడం వల్ల భక్తులు, పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా యాదగిరిగుట్ట, కొలనుపాక, కీసరగుట్ట, పెంబర్తి ప్రాంతాల మధ్య కనెక్టివిటీ లోపం గురించి వివరించారు. రహదారి అభివృద్ధి ప్రతిపాదనలు భువనగిరి పార్లమెంట్ పరిధిలోనీ రెండు ప్రధాన రహదారి అభివృద్ధి ప్రతిపాదనల గురించి కేంద్ర మంత్రికి ఎంపి కిరణ్ వివరించారు. ఔటర్ రింగ్ రోడ్ నుండి పెంబర్తి వరకు రహదారి అభివృద్ధి ఈ మార్గం యాదగిరిగుట్ట ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుందని, వరంగల్ మరియు కరీంనగర్ హైవేలపై ట్రాఫిక్‌ను తగ్గించేందుకు ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడుతుందని వివరిం చారు. ఈ పనులు రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సమస్యలు, ప్రాణ నష్టం నివారణకు కీలకమైనవని ఎంపీ కిరణ్ పేర్కొన్నారు. ఎలివేటెడ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ల నిర్మాణం అవసరం. రంగారెడ్డి జిల్లా పరిధిలోని పెద్ద అంబర్‌పేట్, లక్ష్మారెడ్డిపాలెం ప్రాంతాల్లో రెండు ఎలివేటెడ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ల నిర్మాణానికి సంబంధించి ఎంపీ చామల కిరణ్ కేంద్ర మంత్రిని కోరారు. పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీలో 100కి పైగా కాలనీలు ఏర్పడటంతో, ప్రజలు తీవ్రమైన రవాణా సమస్యలను ఎదుర్కొంటున్నారు. వయోజనులు, విద్యార్థులు రోజూ 1-2 కిలోమీటర్లు నడవాల్సిన అవసరం ఏర్పడింది. ప్రజల సౌకర్యం మరియు భద్రత దృష్ట్యా పెద్ద అంబర్ పేట, లక్ష్మారెడ్డిపాలెం లలో రెండు ఎలివేటెడ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లను వెంటనే మంజూరు ఇవ్వాలని కోరారు. ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రతిపాదనల పై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# నిరంతరం ప్రజల కోసం పని చేసేది కమ్యూనిస్టులే

చిట్యాల, మేజర్‌న్యూస్ : కమ్యూనిస్టులకు సీట్లు, ఓట్లు తగ్గినా, పదవులు, అధికారం లేకున్నా నిరంతరం ప్రజల కోసం పని చేస్తారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మున్సిపల్ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో ఆదివారం రాత్రి సిపిఎం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన సిపిఎం జెండాలను నగేష్, అవిశెట్టి శంకరయ్యలు ఆవిష్కరించి, సభలో మాట్లాడారు. కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాడాలని కోరారు. సిపియం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి పాలమాకుల అర్జున్, నాయకులు చొప్పరి లింగయ్య, వంగూరి శంకరయ్య, పోతులూరి, గుండాల యాదయ్య, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

